


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 23 జూలై 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 10





# సెంట్రల్ జైల్.. ప్రక్షాళన?

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన కడప సెంట్రల్ జైల్‌లో ప్రక్షాళన మొదలైంది. రాయలసీమ జైళ్లశాఖ అదనపు డీఐజీగా ఎంఆర్. రవికిరణ్ నియమితులయ్యారు. విచారణ అధికారిగా ఆయన పంపిన ప్రాథమిక నివేదిక ఆధారంగా తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు జైల్ అధికారులపై వేటు పడింది. జైలర్ అప్పారావు, డిప్యూటీ సూపరింటెండెంట్ కమలాకర్‌తో పాటు ముగ్గురు జైలు వార్డర్లను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. జైలులో పీడియాక్టు కింద శిక్ష అనుభవిస్తున్న ఎర్రచందనం స్మగ్లర్ జాకీర్‌కు సెల్‌ఫోన్ సమకూర్చడంలో సహకరిస్తున్నారన్న వివాదంపై మరికొందరిపై కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అదేవిధంగా భద్రతా వైఫల్యాలు, సిబ్బంది నిర్లక్ష్యం, అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరుగుతోంది. వార్త 2 పేజీలో

### ఐదుగురు జైల్ అధికారులపై వేటు

- జైలర్, డిప్యూటీ సూపరింటెండెంట్, ముగ్గురు జైలు వార్డర్లు సస్పెండ్
- కొనసాగుతున్న పూర్తిస్థాయి విచారణ
- మరికొందరిపై వేటు పడే అవకాశం
- ఈ లోపే ప్రభుత్వం కీలక నిర్ణయం
- విచారణ అధికారి రవికిరణ్‌నే రాయలసీమ జైళ్ల అదనపు డీఐజీగా నియామకం
- ఖైదీల ములాఖత్, జైలు ప్రవేశ ద్వారాల వద్ద నిఘా పెంపు..



రాయలసీమ జైళ్లశాఖ అదనపు డీఐజీగా ఎంఆర్. రవికిరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ శాఖ డీజీపీ అంజనీ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## బ్యాంకుల రుణమాఫీ విషయంలో...

# లక్ష కోట్ల అవినీతి

**బ్యాంకుల రుణమాఫీ విషయంలో లక్ష కోట్ల అవినీతి**

**తిరుపతి మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్**



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలలో రూ14.50 లక్షల కోట్ల రూపాయలు ఎంపీఏలను బ్యాంకుల ద్వారా రుణమాఫీ చేసిందని, అందులో పది శాతం కమిషన్ తీసుకుని లక్ష కోట్లు అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ ఆరోపించారు. మంగళ వారం ఈ సందర్భంగా వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో, ఎవరెవరికి ..వార్త 2 పేజీలో

## ప్రజలను దోపిడీ చేస్తున్న

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..!

**పెద్దరికం నిరుద్యోగం నిర్మూలించేందుకు ప్రయత్నించని ప్రభుత్వాలు**

**భూమి ఉన్నంత కాలం ఎర్రజెండా రెపరెపలాడుతుంటుంది**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శికె .రామకృష్ణ**




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ప్రజలను దోపిడీ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుపెద్దరికం నిరుద్యోగం నిర్మూలించేందుకు ప్రయత్నించని ప్రభుత్వాలు అనిభూమి ఉన్నంత కాలం ఎర్రజెండా రెపరెపలాడుతూ పేదల పక్షాన పోరాటం చేస్తుందని ప్రస్తుతంకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనుసన్నులలో అధిక ధరలతో ప్రజలను దోచుకుంటూ కార్పొరేటు గద్దెలకు పెడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. మంగళవారం బద్వేలు పట్టణంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలు కార్యక్రమంలో భాగంగా మార్కెట్ యార్డ్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు అనంతరం నాలుగు రోడ్ల కూడలి సమీపంలోజరిగిన బహిరంగ సభ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగాసభలో కె రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఎన్‌డిఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రజలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలేదని కేవలం కార్పొరేటు వ్యక్తులు వ్యక్తులు మాత్రమే అభివృద్ధి చెందుతున్నాయన్నారు బిజెపి మద్దతు విధానాలను తెలుగుదేశం జనసేన భుదానికి ఎత్తుకొని మోతుందని దక్షిణ భారతదేశంలో మత గొడవలు పెట్టేందుకు పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రయత్నం చేస్తున్నాడని దుయ్యబడ్డారు ..వార్త 2 పేజీలో

## ఏపీ అభివృద్ధి సీఎం

# చంద్రబాబుతోనే సాధ్యం

**పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఇది మంచి ప్రభుత్వం అని మద్దతు తెలిపిన స్థానికులు కూటమి పాలనతో తాము సంతృప్తిగా, ప్రశాంతంగా ఉన్నామని వెల్లడించిన ప్రజలు, ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీలోని చిన్న కొండారెడ్డి కాలానిలో పులివెందుల మున్సిపాలిటీ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ఇంటిం టికీ వెళ్లి కూటమి ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్ర మాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల నుండి ప్రభుత్వంపై మద్దతు, సంతృప్తి స్పష్టంగా కనిపించింది. స్థానికులు కూటమి పాలనతో తాము సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే

# ప్రభుత్వ ధ్యేయం



వార్త 2వ పేజీలో

# సెంట్రల్ జైల్ ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

కడప సెంట్రల్ జైలును వరుస వివాదాలు చుట్టుముట్టాయి. రాయలసీమ జిల్లాలకు చెందిన తీవ్ర నేరాలకు సంబంధించి శిక్ష అనుభవిస్తూ, రిమాండ్‌లో ఉంటున్న 360 మంది ఖైదీలు ఈ జైలులో ఉన్నారు. వీరి రక్షణ కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటోంది. అయితే కొంత మంది అవినీతి సిబ్బంది కారణంగా జైలులోని పలుకుబడి కలిగిన ఖైదీలకు సెల్‌ఫోన్, బిర్యానీ వంటివి సమకూరుస్తున్నారు. అప్పుడప్పుడు పట్టుబడుతున్నా, ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నా జైలు సిబ్బందిలో మార్పు కనిపించలేదు. జైళ్లశాఖ డీజీ అంజనీకుమార్ ఇటీవల కడప కేంద్ర కారాగారాన్ని తనిఖీ చేసినప్పుడు కూడ సెల్‌ఫోన్ ఛార్జర్‌లు కనిపించడంతో జైలు అధికారులపై ఆయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా జాకీర్ అనే ఎర్రచందనం స్మగ్లర్ పీడీ యాక్టు చట్టం కింద కడప సెంట్రల్ జైల్లో ఉన్నారు. ఆయన సెల్‌ఫోన్‌ను వినియోగించి జైలు నుంచే తమ దందాను సాగిస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. వాస్తవానికి కడప సెంట్రల్ జైలుకు రెగ్యులర్ డీఐజీ లేరు. జైలు సూపరింటెండెంట్ రాజేశ్వరరావు ఇంఛార్జీ డీఐజీగా కొనసాగుతున్నారు. దీంతో ఆయనకు జైలు సిబ్బందిపై పూర్తిస్థాయి పట్టులేకుండా పోయిందని బహిరంగ ఊహాగానాలు. ఫలితంగా జైలు సూపరింటెండెంట్లు, వార్డర్లు, కొంత మంది సిబ్బంది ఇష్టారీతిన వ్యవహరించడంతో పాటు స్మగ్లర్ జాకీర్ తో ముడుపులు తీసుకుని సహకరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గత అనుభవాలు, తాజా సెల్‌ఫోన్ల వ్యవహారంపై ఆరా తీసేందుకు ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అంజనీకుమార్ రాజమండ్రి సెంట్రల్ జైలు డీఐజీ రవికిరణ్‌ను విచారణకు ఆదేశించారు. డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు ఈనెల 18న కడప సెంట్రల్ జైలును ఆకస్మిక తనిఖీ చేశారు. విడతల వారీగా సెంట్రల్ జైల్లో 11 సెల్‌ఫోన్‌లను డీఐజీ రవికిరణ్ స్వాధీనం చేసుకున్నారు. అందులో స్మగ్లర్ జాకీర్ నుండే ఎక్కువ సెల్‌ఫోన్‌లు లభించినట్లు సమాచారం. ఈ సందర్భంగా స్మగ్లర్ జాకీర్‌ను డీఐజీ రవికిరణ్ ప్రశ్నించినప్పుడు జైలు అధికారులే కొంత మంది సహకరిస్తున్నట్లు చెప్పారు. తాను అనుకుంటే ఇప్పుడే మరో సెల్ పోన్ తెప్పించుకోగలనని అనడం చూస్తే జైలులోని భద్రత డొల్లతనం వెల్లడైంది.

డీజీ ఆదేశాల మేరకు డీఐజీ రవికిరణ్ ఆరు రోజులుగా ఇక్కడే తిష్ఠ వేసి కడప జైల్లో ఏమి జరుగుతుందో ప్రాథమిక నివేదిక సమర్పించారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. గత కొద్ది రోజులుగా ప్రధాన ద్వారాల వద్ద బందోబస్తు ఉంటున్న వారి వివరాలను రికార్డు చేసి వారి పాత్రపై ఆరా తీశారు. సెల్‌ఫోన్‌లను జైలులోకి ఎలా విసురుతున్నారో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పెట్రోలు బంకుపై వచ్చిన ఆరోపణలన్నింటినీ విచారిస్తున్నారు. ఈలోపే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

**ఐదుగురు జైలు సిబ్బంది సస్పెండ్..**

డీఐజీ రవికిరణ్ పంపిన ప్రాథమిక నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. కడప సెంట్రల్ జైల్‌లో వివాదానికి కారణమైన ఐదుగురు జైలు సిబ్బందిని ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో జైలర్ అప్పారావు, డిప్యూటీ సూపరింటెండెంట్ కమలాకర్‌తో పాటు ముగ్గురు జైలు వార్డర్లపై వేటు పడినట్లు తెలుస్తోంది. ఈమేరకు జైళ్లశాఖ డీజీ సోమవారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేశారు. ఎర్రచందనం స్మగ్లర్లకు మొబైల్ ఫోన్లు అందిస్తున్నారన్న ఆరోపణలపై ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయి విచారణ అనంతరం మరికొందరిపై కూడా వేటుపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**రాయలసీమ జైళ్లశాఖ అదనపు డీఐజీగా రవికిరణ్**

రాయలసీమ జైళ్లశాఖ అదనపు డీఐజీగా ఎంఆర్. రవికిరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ శాఖ డీజీపీ అంజనీ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జైలు సూపరింటెండెంట్ రాజేశ్వరరావు ప్రస్తుతం రాయలసీమ జైళ్ల శాఖ ఇన్చార్జి డీఐజీగా వ్యవహరిస్తున్నారు. కడప జైలుపై ఇటీవల కాలంలో పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో విచారణ అధికారిగా వచ్చిన రాజమహేంద్రవరం రీజియన్ డీఐజీ రవికిరణ్‌ను ఇక్కడే రెగ్యులర్ డీఐజీగా నియమించారు. గత ఏడు రోజుల నుంచి ఆయన తనిఖీలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకే కడప సెంట్రల్ జైల్ బాధ్యతలు కేటాయించారు. దీంతో కడప సెంట్రల్ జైలు పూర్తిస్థాయి ప్రణాళకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పవచ్చు.

# బ్యాంకుల రుణమాఫీ విషయంలో లక్ష కోట్ల అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

ఎంత రుణమాఫీ చేశారో వివరాలను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ లక్ష కోట్ల అవినీతిపై సిబిఐ, ఈడి ద్వారా విచారణ జరిపించాలన్నారు. అమరావతిలో నీటిపై చంద్రబాబు నాయుడు రాజధాని నిర్మిస్తున్నారని ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. అమరావతిలో ఎక్కడ తనకు దేవతలు కనిపించడం లేదని, కర్ర తుమ్మ చెట్లు మాత్రమే కనిపిస్తున్నాయన్నారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం లేదన్నారు. రాజధాని విషయంలో రాష్ట్రంలోని 20 జిల్లాల ప్రజల్లో అసంతృప్తి ఉందన్నారు. రాజధాని విషయంలో పునరాలోచించుకోవాలన్నారు. రాయలసీమలో 25 వేల కోట్లు ఖర్చు చేస్తే 25 లక్షల ఎకరాలకు నీరు అందించేందుకు చర్యలు తీసుకున్న తర్వాతనే గోదావరి నీళు ,,బనకచర్ల గురించి ఆలోచిస్తే బాగుంటుందన్నారు.

# ప్లాస్టిక్ నియంత్రించాలి!

**అర్బన్ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్లు గ్రామీణ ప్రాంతాలలో డిపిఓ బాధ్యత**
**కాలుష్య నియంత్రణ సంస్థ చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య, జిల్లా జాయింట్ కలెక్టర్**




**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే హాని పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ సంస్థ చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని బోర్డు రూము సమావేశపు మందిరం నందు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ అధ్యక్షతన జిల్లాలో ప్లాస్టిక్ నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలు మరియు కాలుష్య నియంత్రణ కు తీసుకోవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ఒకే వినియోగ ప్లాస్టిక్ పై పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలును జారీ చేశారని, తరువాతగా ఈ నియమాలను ద్వారా సవరించారని తెలిపారు. సవరణ నియమం, 2021 ప్రకారం:2021 సెప్టెంబర్ 30 నుంచి, క్యారీ బ్యాగులు మరియు ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌ల మందం కనీసం 75 మైక్రాన్ లకు తక్కువ కాకూడదని, 2022 డిసెంబర్ 31 నుంచి ఈ మందం కనీసం 120 మైక్రాన్ లకుతక్కువకాకూడదనీ,నాన్-వోవెన్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు 2021 సెప్టెంబర్ 30 నుంచి కనీసం 60 జిఎస్ఎం ఉండాలనన్నారు. ప్రధానంగా జిల్లా లోని అర్బన్ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్లు గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి ఈ విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకొని ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. దీనితోపాటు పక్కాగా డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణతో పాటు ఈ అంశాన్ని పర్యవేక్షించేందుకు క్షేత్రస్థాయిలో గల సచివాలయ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేసి మరింత అవగాహన కల్పించాలన్నారు... జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీలో ఎక్కువగా ఉన్నందున ఇందులో నుంచి వచ్చే వ్యర్థ పదార్థాల వల్ల కాలుష్యం కాకుండా కాలుష్య నియంత్రణకు తీసు కోవలసిన చర్యలపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలన్నారు.. రోడ్డుకి ఇరువైపులా వేస్ట్ ను డంపింగ్ చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని దీని అరికట్టాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు ప్రధానంగా బస్ స్టేషన్లు,రైల్వే స్టేషన్లలో తనిఖీలు,ప్రయాణికులకు అవగాహన కలిగించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టేందుకు మార్కెట్ ,హోల్ సేల్ షాపులలో తనిఖీలు నియమ నిబంధనలను అతిక్రమించిన వారిపై జరిమానాల విధించాలన్నారు.. ప్రత్యామ్నాయంగా సంచి బ్యాగులు, క్లాత్ బ్యాగులు వినియోగాన్ని ప్రోత్సహించా లనన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ లేని పంచాయతీలు గా మార్చేందుకు తీర్మానం చేయాలన్నారు. దేవాలయాలలో ప్రసాదం, అన్నదానము పంపిణీ కి ప్రత్యామ్నాయ పద్ధతుల్లో అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కాలుష్య నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇందుకు అనుగుణంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని చైర్మన్ కు వివరించారు. ఈ సమావేశం లో ఈఈ కాలుష్య నియంత్రణ మండలి సుధ,జిఎం పరిశ్రమల శాఖ చాంద్ భాష,జెడ్ ఎం ఏపీఐఐసి శ్రీనివాస మూర్తి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలను దోపిడీ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కాషాయం సనాతన ధర్మం అంటూ ప్రజల మధ్య మతతత్వ గొడవలు పెట్టేందుకు సిద్ధమయ్యాడు తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం చేసినది సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం లేదన్నారు . విద్యుత్ ఛార్జీలు బొమ్మని స్మార్ట్ లెటర్లు రద్దు చేస్తామని గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన చంద్రబాబు లోకేష్ అధికారం రాగానే ఆదానికి అమ్ముడుపోయి స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆదానే స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగిస్తే ప్రజలు చీకట్లో మగ్గాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ ఎక్కడ అమలు చేశారో బహిరంగ చర్చకు రావాలన్నారు. అన్నదాత సుఖీభవ నేటికీ రైతు ఖాతాలు జమ కాలేదని భూ సమస్యలు మీ సర్వే సమస్యలు అనేక సమస్యలు రైతులను పట్టిపీడిస్తున్న అధికారం చేపట్టి సంవత్సరం దాటిన నేటికీ వాటిని పరిష్కరించక పోగా మంచి ప్రభుత్వం, సుపరిపాలన అంటూ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. జగన్ ప్రభుత్వం లాగా నిరుద్యోగులను మోసం చేయమని ప్రతి ఏటా జనవరిలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు నేటికీ భడితే చేయకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లడుతూ సూపర్ సిక్స్ అడుగుతే వారి నాలుకు మందమండటం చంద్రబాబుకు తగునా అని వారు తీవ్రంగా ప్రశ్నించారు. గతంలో లాగే గాలిలో మెడలో కడుతున్నారు తప్ప రాష్ట్ర అభివృద్ధి పైన రాజధాని నిర్మాణం పైన రైతు కార్మిక ప్రజల సమస్యల పైన స్పష్టమైన ప్రణాళికతో సామాజిక ఆర్థిక అభివృద్ధి చేయలేదన్నారు.




ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అలుపెరగని పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు నేటికీ విచా రణ చేపట్టలేదని ఇందులో కూటమి నాయకులు భాగస్వామ్యం ఉందని వారు తెలిపారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు శివారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్, ఎల్. నాగసుబ్బారెడ్డి ఎస్.వెంకటసుబ్బయ్య రామయ్య వెంకటశివ బాదుల్లా భాగ్యలక్ష్మి విజయలక్ష్మి సుబ్రహ్మణ్యం వేణుగోపాల్ చంద్రశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ వెంకటరమణ పెంచలయ్య విజయమ్మ నాగేష్ నరసింహ రవి కేశవ మరియు బద్వేల్ నియోజకవర్గంలోని శాఖ కార్యదర్శులు కౌన్సిల్ సభ్యులు పెద్ద ఎత్తున ప్రజానీకం పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణలో భాగస్వాముల పాత్ర కీలకం

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** బాలల రక్షణ, వారి హక్కుల పరిరక్షణలో సంబందిత కమిటీల సభ్యుల భాగస్వామ్యం, వారి పాత్ర అత్యంత కీలకమైనవని.. ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం కాలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "బాలల రక్షణలో భాగస్వాముల పాత్ర" అనే అంశంపై.. జమ్మలమడుగు మరియు పులివెందుల రెవెన్యూ డివిజన్లలో ఉన్న తహసీల్దార్లు, ఎంపీడీఓలు, బాల సంక్షేమ పోలీసు అధికారులు, మండల విద్యాధికారులకు ఒక్కరోజు అవగాహన వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా.. మిషన్ వాట్సల్యా పథకంలో భాగంగా, బాలల రక్షణలో కీలకంగా వ్యవహరించే అధికారులైన తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారీలు, బాల సంక్షేమ పోలీస్ అధికారులు, మండల విద్యా అధికారులు పాత్రపై విశేష అవగాహన, చర్చలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా.. జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి వర్క్‌షాప్‌ను ప్రారంభించి, బాలల రక్షణలో ప్రతి విభాగం సమన్వయం అవసరమన్నారు. పిల్లలకు సంబంధించిన కేసుల్లో వీరందరి పాత్ర ఎంతో కీలకమని, జెజె చట్టం - 2015, ఫోక్సో చట్టం - 2012, బాలల వివాహ నిషేధ చట్టం వంటి చట్టాల అమలులో ఈ అధికారుల బాధ్యతలు స్పష్టంగా ఉండాలని అన్నారు. తదనంతరం వర్క్ షాప్‌లో పాల్గొన్న అధికారులు అందరికీ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారినీ డి .శ్రీలక్ష్మి సర్టిఫికెట్స్ ఇవ్వడమైనది. చివరగా, అన్ని విభాగాల సమన్వయంతోనే బాలల రక్షణ సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ అధికారులు, సమాజ సంక్షేమ శాఖ ప్రతినిధులు, బాలల హక్కుల పరిరక్షణలో పని చేసే స్వచ్ఛంద సంస్థలు, మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# పల్లె పండుగలో మంజూరైన సిసి రోడ్లను పూర్తి చేయాలి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో కొత్తగా వచ్చిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో మంగళవారం సమావేశం ఈ సందర్భంగా పంచాయతీరాజ్ డి ఈ మధుసూదన్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డితో పలు విషయాలు చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ కింద మంజూరైన సీసీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎంపికైన య ల్లటూరు సాంబశివారెడ్డి, తెలుగుదేశం యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, చిలమల్ల నాగయ్య తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం మాటలకే పరిమితం -అభివృద్ధిలో శూన్యం

## రాష్ట్ర వైకాపా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతున్నదని అభివృద్ధి శూన్యమని మైదుకూరు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణం పల్లె గ్రామంలో "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాల పుట్టిన పార్టీ, పార్టీకి కార్యకర్తలే బలం. వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం. వాళ్ల సమ స్యలు మా సమస్యలే," అని పేర్కొన్నారు. అలాగే, వైఎస్ 'జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రానున్న ప్రభుత్వం 2.0లో అందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. కానీ ఇప్పటివరకు ఒక్క పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేక పోయారు. ప్రజలకు మోసం జరిగింది. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఇబ్బందులు కలిగించడాన్ని సహించం," అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి,



జడ్పీటీసి సభ్యులు మెరువ కృష్ణయ్య యాదవ్, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోపిరెడ్డి బాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైదుకూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచాల రాజగోపాల్ రెడ్డి, బొంతపల్లి వెంకట సుబ్బారెడ్డి,కానాల ఓబుల కొండారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, దండు చెన్నరాయుడు, పల్లె రామయ్య, రాజుపాలెం మహబూబ్ షరీఫ్, మాబువల్లి,యం. రాజశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్ యాదవ్,సన్నపల్లె దస్తగిరి, సూరి,తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు హిమవర్షిణి ఫౌండేషన్ అన్నదానం




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** హిమవర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బృందా వృద్ధాశ్రమం లోని అనాథలు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కీ.శే ఇడిమడకల లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థంగా వీరి కుమార్తె కొర్లకుంట కృష్ణ ప్రియ, అల్లుడు వెంకట కిషోర్‌లు అన్న వితరణకు సహాయం చేశారు. లక్ష్మి నారాయణ ఆత్మశాంతి కొరకై హిమ వర్షిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని బృందా వృద్ధాశ్రమం నందు ఆహారాన్ని అందించారు. హిమవర్షిణి ఫౌండేషన్ నిర్వాహకులను,అన్నదాతలకు వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిమవర్షిణి ఫౌండేషన్ సభ్యులు ఆర్టీసీ కానిస్టేబుల్, గుండ్లకొండ రవి, పుట్టా పురుషోత్తం, రెడ్డి లక్ష్మణ్, దామోదర్, బృందా వృద్ధాశ్రమం నిర్వాహకులు ఎ.బాలసుబ్బయ్య దాతలు పాల్గొన్నారు.

# కోడి పందెం రాయుళ్లు అరెస్టు

## రూ. 2 వేలు నగదు స్వాధీనం

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మండలంలోని ముతుకూరు గ్రామ శివారులో కోడి పందెం ఆడుతున్న వారిని అరెస్టు చేసి, వీరి వద్ద నుంచి రూ. 2 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు వేంపల్లె సీఐ టి.నరసింహులు వివరాలు వెల్లడించారు. మంగళవారం అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి కోడి పందెం ఆడుతున్న ప్రాంతంలో దాడులు నిర్వహించారు. అనంతరం నలుగురిని అదుపులోకి తీసుకుని, నగదు, పందెంకోడి, ఐదు మోటార్ వాహనాలు, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, వీటి నుంచి దూరంగా ఉండాలని సిఐ హెచ్చరించారు.

# తిప్పిరెడ్డిపల్లెలో పొలంపిలుస్తుంది




**చాపాడు మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా తిప్పిరెడ్డిపల్లి, రాజుపాలెం గ్రామాలలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలు వివరించడం జరిగింది. జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా రాగులు, మినుములు, జొన్నలు మినీ కిట్లు వచ్చాయని, కావలసిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాలల్లో సంప్రదించాలని తెలియజేయచేశారు. అదేవిధంగా వేరుశనగలు జిప్సం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రభుత్వం సబ్సిడీలో జిప్సం అందుబాటులోకి తెస్తుందని దానిని వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తిప్పిరెడ్డిపల్లెలో వేసిన 60 రోజుల వేరుశనగ పంటను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు ఏఈవో స్వప్న,విఏఏ అంజలి, లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

# డైవర్షన్ పాలిట్రిక్స్ కోసమే అక్రమ అరెస్ట్‌లు

## వైయస్ఆర్ఆర్‌సిపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని సమస్యల నుంచి ప్రజల దృష్టిని పక్కదారి మళ్లించేందుకే కూటమి సర్కార్ వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లు చేస్తోందని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ విమర్శించారు.వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని ఈ సర్కార్ అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆయన తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్ట్ లతో వైసీపీని అడ్డుకోలేరని, ఎన్నికలు ఎపుడొచ్చినా విజయం తమ పార్టీదేనని ఆయన స్పష్టంచేశారు. ఈ అక్రమ అరెస్ట్ ల పట్ల రాష్ట్ర ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహంతోవున్నారని, ఎన్నికల సమయంలో జవాబిచ్చేందుకు వారు సిద్దమవుతున్నారని పేర్కొన్నారు. అక్రమ అరెస్ట్ లు ఆపి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల పై మరియు రాష్ట్ర సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ అమలుపై ప్రజలు ప్రశ్నించకూడదని బావించిన కూటమి సర్కార్ వారి దృష్టిని మళ్లీంచేందుకు వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలు ఎంతో విజ్ఞులని, కూటమి సర్కార్ ఏం చేస్తోందో వారికి తెలుసన్నారు. ఇప్పటికైనా అక్రమ అరెస్ట్ లు ఆపి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి సర్కార్ ముందుకెళ్తే బాగుంటుందని ఆయన హితవు పలికారు..

# తెల్లపాడు గ్రామ ఎస్.డబ్ల్యూ. పి.సి .కేంద్రం చుట్టూ ఉన్న మురికిని వెంటనే తొలగించి మొక్కలను పెంచాలి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగారు కుటుంబాల దత్తత గా ఉన్న దూలం వారిపల్లె గ్రామ దగ్గరలో ఉన్న ఎస్డబ్ల్యూపిసి కేంద్రం చుట్టూ విపరీతమైనటువంటి మురికి ఏర్పడడంతో అక్కడ ప్రజలు నివసించేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో మహబూబ్ బి వెంటనే డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్ ను ఆ ప్రదేశానికి వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితిని గమనించి వెంటనే స్థానిక సర్పంచ్ తో మాట్లాడి పంచాయతీ సెక్రటరీ ద్వారా పైపులు తెప్పించి నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. అలాగే ఆ ప్రాంతమంతయు పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో డ్రోన్ సహాయంతో పిచ్చి మొక్కలు నాశనం అయ్యేందుకు మందు కొట్టించారు. అలాగే బ్లాక్ పాంటేషన్ కమ్యూనిటీ కింద మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సుమారు 97 వేల రూపాయల వరకు ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కాశయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మొక్కలు పెంచేందుకు ఎంపీడీవో ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో మరియు పంచాయతీ సెక్రటరీ వెళ్లి ఆయన ఆదేశాలు జారీ చేశారు.

# జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలి

## ఎర్రగుంట్ల ప్రభుత్వాసుపత్రి తనిఖీ చేసిన జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీత



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** రాబోవు రోజుల్లో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న కారణంగా జ్వరాలు ప్రజలే అవకాశం ఉందన్నారు కావున వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిల పర్యటన చేసే వారికి కేటాయించిన ఏరియాలలో జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా ఉప వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గీత తెలియజేశారు. మంగళవారం ఎర్రగుంట్ల పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రుల్లో పలు వార్డులను పరిశీలించి వైద్యాధికారులతో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పి హెచ్ సి లలో డెలివెరీ కేసులను పెంచాలని, అన్ని హెల్త్ ఇండికేటర్స్ పెండింగ్ లేకుండా చెయ్యాలని, పరిసరాలు పరిశుభ్రంగా వుంచాలని, వర్షా కాలం కావున జ్వరాలు ఎక్కువగా ఎక్కువగా వచ్చే అవకాశం వున్నందున ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య అధికారులు, వైద్య సిబ్బంది ఆసుపత్రుల సమయాలలో రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. సమయపాలన పాటించకోకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా జ్యోష్ణ, డా శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్ ఓబులేసు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షుడు ఎన్నికలకు...

# నామినేషన్ వేసిన కొండపల్లి...!





**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షునిగా ఎన్నికలలో పోటీ చేసేందుకు మంగళవారం కొండపల్లి చిన్న సుబ్బారావు అట్టహాసంగా అభిమానులతో బయలుదేరి ఎన్నికలకు నామినేషన్ వేశారు. వివరాలయ గడిదే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వర్తక సంఘం అధ్యక్ష పదవీకాలం ముగియడంతో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులచే జనరల్ బాడీ మీటింగ్ ను ఏర్పాటు చేసి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ఎన్నికలు నిర్వహించాలని తీర్మానం జరిగింది. అందులో భాగంగా మంగళవారం నామినేషన్ గడు ముగిస్తుండడంతో కొండపల్లి చిన్న సుబ్బారావు అధ్యక్ష పోటీలో నిలబడేందుకు మంగళవారం ఆయన అనుచరులతో పోరుమామిళ్ల రోడ్డులోని గాంధీ బొమ్మ సర్కిల్లోని మహాత్మా గాంధీకి పూలమాలలు వేసిన అనంతరం ఆయన అనుచరగా ఘనముతో ర్యాలీ నిర్వహిస్తూ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలోని అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఎన్నికల అధికారులకు ఆయన నామినేషన్ పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు, మాజీ ట్రెజరర్ భూపాలం నాగరాజా, కొండపల్లి పెద్ద సుబ్బారావు, కొండపల్లి సాయిచందన్ వాటర్ సుభాష్ బచ్చు సుధాకర్, బచ్చు నాగేశ్వరరావు, ఆయిల్ వ్యాపారి సునీల్ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గుబ్బ వెంకటసుబ్బయ్య, పేర్ల జనార్ధన్, పార్థసారథి శివ స్టూడియో అధినేత చంద్రమోహన్, ఆరవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో పోలేరమ్మ గుడి.. మసీదు వివాదం

## పోలీసులను ఆశ్రయించిన ఇరువర్గాలు

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని గుంత బజార్ నందు ఉన్నటువంటి మసీదు వద్ద ప్రాచీన కాలం నుంచి వెలిసిన పోలేపల్లి పోలేరమ్మ గుడి అలాగే పక్కనే ఉన్న మసీదు గోడ విషయమై ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. గతంలో ఈ గుడి వద్ద పూజలు చేయవద్దంటూ ఓ వర్గం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఎన్నో వందల సంవత్సరాల నుంచి ఇక్కడ ఆలయం ఉందని తమకు అడ్డు చెప్పవద్దని మరో వర్గం వారు గతంలో వివరించి ఉన్నారు. అప్పట్లో ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్ళింది. పోలీసులు ఈ వివాద విషయ మై ఇరు వర్గాల వారికి సర్ది చెప్పి పంపారు. తాజాగా పోలేపల్లి పోలేరమ్మ గుడి ప్రాంగణం విషయమై మరోమారు ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. అక్కడ ఒక శూలాం గుడి ముంగిట ఉండేది. అయితే దానిని ఎవరో తీసివేయడంతో తిరిగి శూలాన్ని ఏర్పాటు చేస్తుంటే ఒక వర్గం వారు అడ్డుకున్నారు. దీంతో ఇరువు వర్గాల వారు ఆ ప్రాంతంలో మోహరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారందరినీ పోలీస్ స్టేషనుకు పిలిపించారు. దీంతో డిఎస్పి మురళి నాయక్ పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాలను పిలిపించి చర్చలు జరిపారు. అనంతరం అక్కడ నుంచి పోలేరమ్మ గుడి ప్రాంతానికి చేరుకొని ఆ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక వర్గం వారు మాట్లాడుతూ గతంలో వందల సంవత్సరాల క్రితం మసీదు కన్నా ముందే ఆలయం ఉన్నదని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం గుడిని కుల్చి వేశారని అనంతరం మసీదును నిర్మించారని తెలిపారు. అంతేకాక ఈ వివాద విషయమై సర్వే చేస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని వారు వివరించారు. మరో వర్గం వారు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కాకపోతే తాము గుడి ముంగట గదులు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని వారు పేర్కొంటున్నారు. దీంతో డిఎస్పి మురళి నాయక్ ఈ సమస్యపై రెవెన్యూ అధికారులు వచ్చి సర్వే చేయించి ఈ సమస్యకు పరిష్కారం చూపుతారని ఇరూ వర్గాల వారికి తెలిపారు. బుధవారం ఆర్డిఓ ఎంఆర్ఓ సమక్షంలో సర్వే చేసి ఈ సమస్యను పరిష్కరిస్తామని డిఎస్పి మురళి నాయక్ తెలియజేయడంతో ఇరు వర్గాలవారు



వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర నాయకులు వంగల శశిభూషణ్ రెడ్డి, జై హిందుస్థాన్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి హిందూ జేఏసీ నాయకులు కుప్పాల శ్రీనివాసరెడ్డి మాజీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ వెంకటసుబ్బయ్య, బ్యాటరీ ప్రసాద్, చెన్నారెడ్డి, మురళీమోహన్, వాజ్పేయి, విశ్వహిందూ బజరంగదళ్ నాయకులు సర్వేస్వర రెడ్డి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మరొక వర్గం నుంచి మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీస్, కౌన్సిలర్ ఖాదర్ భాషా, కలందర్ మత పెద్దలు ఉన్నారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ చాంద్ భాషా, ట్రాఫిక్ సిఐ హాజీవల్లి ,ఎస్ఐ నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ పై సమీక్ష

## మున్సిపల్ పురపాలక సంఘం కమిషనర్ శేషఫణి

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మున్సిపల్ పురపాలక సంఘం కార్యాలయం పరిధిలో డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ పై కమిషనర్ కార్యాలయంలో అధికారుల సమీక్ష సమావేశం మున్సిపల్ కమిషనర్ శేషఫణి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శేష అని మాట్లాడుతూ ఎర్రగుంట్ల పురపాలక సంఘం పరిధిలో ఈ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ద్వారా నివాస గృహాల మధ్య విశాలమైన రోడ్లు వసతులు పెరుగుతాయి అన్నారు ఎందుకు సంబంధించి జాతీయ రహదారి శాఖ, ఆర్ అండ్ బి శాఖ గృహ నిర్మాణ శాఖ, ఏపీఎస్ఆర్టీసీ శాఖ, ఏపీఐఐసీ శాఖ ఏపీఎస్పీడీసీఎల్ శాఖ రెవెన్యూ , పోలీస్, మండల పరిషత్ శాఖల అధికారులు కలిసి సమీక్ష నిర్వహించామన్నారు. ఈ డ్రాఫ్ టు మాస్టర్ ప్లాన్ సంబంధించి మున్సిపల్ టౌన్ ప్లాన్ అధికారి రమణారెడ్డి వివరించారు. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్లో తదుపరి చర్య కోసం లైన్ డిపార్‌మెంట్స్ వారి సలహాలను సూచనలను చేర్చుటకు చర్చించడమైనది. తదుపరి కడప అర్బన్ డెవప్‌మెంట్ అథారిటీ స్క్రూటీని కమిటీ పీఎంయు టీము ఆమోదం కొరకు పంపవలసి ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణయ్య ఏపీ ఎస్పీడీసీఎల్ ఏడిఈ కిరణ్ కుమార్, ఏఈ ప్రియదర్శన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఏఈరామకృష్ణ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు



## నిరుపేద పిల్లలకు ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప న్యాయ సేవా సదన్ నందు నిరుపేద పిల్లల కోసం ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద పిల్లల ఆధార్ కోసం సర్వే నిర్వహించి జిల్లావ్యాప్తంగా 1229 మందిని గుర్తించడం జరిగిందని అన్నారు, జిల్లా అధికారుల సహాయంతో న్యాయ సేవా సదన్ కడప నందు ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు చొరవ చూపి నిరుపేదల ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ ఎంవి నాయుడు, రాయచోటి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలక్ష్మి, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ కే.రాకేష్ చంద్రం, కడప డిస్ట్రిక్ట్ ప్రొఫెషన్ ఆఫీసర్ రవికుమార్, రిమ్స్ రీజినల్ మెడికల్ ఆఫీసర్, వివిధ ప్రభు త్వ శాఖ అధికారులు, పారా లీగల్ వాలంటరీలు, ప్యానెల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## డ్రోన్, 'శక్తి' టీమ్‌ల నిఘాలో విద్యాసంస్థలు

### మహిళల భద్రతకు భరోసా కల్పిస్తున్న "శక్తి" టీములు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని కళాశాలలు, పాఠశాలల సమీపంలో ఆకతాయిల ఆటకట్టించేందుకు జిల్లా ఇ.జిఅశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నారు. నగరంలో మంగళ వారం ఉదయం శక్తి టీముల ఆధ్వర్యంలో ఆయా కళాశాలలు, పాఠశాలల వద్ద బాలికలు, మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై దృష్టి సారించారు. మహిళలను వేధించే ఆకతాయిలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. మహిళల భద్రత మరియు శాంతి భద్రతలను కాపాడేందుకు కడప జిల్లా పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారు, మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ ఎల్లమరాజు, ఎ.హెచ్.టి.యు ఎస్.ఐ శాంతమ్మ, 'శక్తి' టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యను చంపిన కేసులో భర్త గోపాల్ అరెస్ట్



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని పెద్ద చియ్యపాడు గ్రామంలో ఈనెల 17వ తేదిన జరిగిన సుజాత హత్య కేసులో నిందితుడు నల్లబోతుల గోపాల్ (48) ను మంగళవారం చాపాడు పోలీసులు అరెస్ట్ చేశారు.. అనంతరం రూరల్ ఇన్‌స్పెక్టర్ జె.శివశంకరయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మృతురాలు తల్లి పార్వతమ్మ ఈ నెల 19వతేదిన ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చెపట్టినట్లు తెలిపారు.ఆమేరకు సుజాత హత్య కేసులో నిందితుడు గోపాల్ ను మంగళవారం ప్రొద్దుటూరు – మైదుకూరు రోడ్డు చియ్యపాడు క్రాస్ రోడ్డు వద్ద సి.ఐ శివశంకరయ్య ఆధ్వర్యంలో వాహనములు తనిఖీలు నిర్వహిస్తుండగా ప్రొద్దుటూరు నుండి మైదుకూరు వైపు స్కార్పియో వాహనంలో వెళ్తున్న గోపాల్ ను అరెస్ట్ చేసి, స్కార్పియోను స్వాదినం చేసుకొని కోర్ట్ కు హాజరు పరిచినట్లు రూరల్ ఇన్‌స్పెక్టర్ జె. శివశంకరయ్య తెలిపారు.

## బిజివేముల చెన్నారెడ్డికి వై.వీ.యూ. డాక్టరేట్

### ప్రదానం చేసిన కే.ఎస్.వి కృష్ణారావు




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగివేమన విశ్వవిద్యాలయం చరిత్ర,, మరియు పురావస్తు శాఖ పరిశోధకుడు బి. చెన్నారెడ్డి కి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. రిటైర్డ్ ఆచార్యులు జి. సాంబ శివారెడ్డి పర్యవేక్షణలో "మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ ఇన్ ది కలోనియల్ మద్రాస్ ప్రెసిడెన్సీ: 1883-1947" అనే అంశం పైన పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంధాన్ని చెన్నారెడ్డి విశ్వవిద్యాలయ పరీక్షలు విభాగానికి సమర్పించారు. వై.వీ.యూ . ఇన్చార్జి ఉపకులపతి ఆచార్యులు అల్లం శ్రీనివాసరావు మార్గదర్శ కత్వంలో నియమితులైన నిపుణుల బృందం పరిశోధకుడు చెన్నారెడ్డి రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ అర్హత ఉందంటూ ధృవీకరించారు. ఈ మేరకు చెన్నారెడ్డి కి డాక్టరేట్ ప్రొసీడింగ్స్ ను వై.వీ.యూ.. పరీక్షల నిర్వహణ అధికారి కె.ఎస్వీ. కృష్ణా రావు జారీ చేశారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి నీ వై.వీ.యూ ఇన్చార్జి ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు, కుల సచివులు ఆచార్య పి. పద్మ, ప్రధాన ఆచార్యులు టి. శ్రీనివాస్, అధ్యాపకులు, పరిశోధనా విద్యార్థులు అభినందించారు.

## దివ్యాంగులకు, వృద్ధులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి విన్న విస్తూ రాష్ట్రంలో దివ్యాంగులకు,వృద్ధులకు కూడా ఉచితంగా ప్రయాణిం చేందుకు చర్య లను చేపట్టాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరడం జరి గిందని అలాగే జిల్లా వ్యాప్తంగా కాకుండా రాష్ట్రాల పరంగా ప్రయా ణిం చేందుకు సౌక ర్యాలను కల్పిస్తేరాష్ట్రంలో ఉన్న దివ్యాం గులకు, వృద్ధులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని మహిళలకు కూర్చునే సీట్లకు మిన హా యించి వృద్ధులకు, దివ్యాంగులకు కూడా సీట్లను కేటాయిం చాలని ఆర్టీసీ మేనేజ్మెంట్, కు ఈ సందర్భంగా విన్నవించడం జరిగిందని వైయస్సార్ కడప జిల్లా పెండ్లిమర్రి కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా అన్నారు.

## బాలికలకు సైబర్ నేరాలు మత్తు పదార్థాల నివారణ పై అవగాహన

### కలసపాడుఎస్.ఐ.తిమోతి



**కలసపాడు మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో బాలికలు బాలుర తో సమానంగా విద్యతో పాటు క్రీడల లో కూడా పోటీగా రాణించాలని కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ యల్. తిమోతి కురువ కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు మంగళవారం కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో మంగళవారం కలసపాడు మండలంలోని పెండ్లి మరి కస్తూరి గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో సీసీటీవీ కెమెరాలు పనితీరును పరిశీలించడమైనది పరిసరాలను పరిశీ లించారు. యస్ ఐ తిమోతి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగా లలో ప్రథమ స్థానంలో నిలవాలని ఉపాధ్యాయులు బోధించే విధానంలో మీకు అర్థం కాని విషయాన్ని వెంటనే అడిగి తెలుసుకోవాల్సిన అవస రం విద్యార్థులపైనే ఉందని విద్య బుద్ధుల తోనే మానవ జన్మ సార్థకత చేకూరుతు ందన్నారు. తెలియజేసిన ప్రతి విషయాన్ని జ్ఞాపకం చేసుకుం టూ విద్యలో పోటీపడి నేటి సమాజంలో పురుషుల కంటే బాలికలు అన్ని రంగాల్లో ముందు న్నారనే అభిప్రాయాన్నినేటిసమాజంలో నమ్మకం, కలిగించాలని, యస్. ఐ. తిమోతి తెలిపారు. పాఠశాలలో ఉన్న బాలికలకు 112, ఈవ్,టీజింగ్ ,నేటి సమాజంలో మహిళలపై జరిగే నేరాలను, సైబర్ క్రైమ్స్, జాబ్స్ ఫ్రాడ్, సోషల్ మీడియాలో ఏ రకంగా ఆడపిల్లలను, మహిళలను, ట్రాప్ చేస్తారో వివరించి వాటి ద్వారా మోసపోవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసులు,డిపార్ట్ మెంట్ తరపున పూర్తి సహాయ సహకా రాలు అందిస్తామని ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే మాకు తెలియజేసి మీ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకొని మీకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా మీకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటామని ఎస్.ఐ. తిమోతి తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి కస్తూరిబా గాంధీ పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థినులు, పాల్గొన్నారు.

## పురాణ కాలం నుంచి పులివెందులలో కొలువుతీరిన ముగ్గురు గ్రామ దేవతలు

### పులివెందుల గ్రామ రక్షణగా ముగ్గురమ్మల కొలువు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలో పురాణ కాలం నుంచి ముగ్గురు గ్రామదేవతలు కొలువుతీరి గ్రామ రక్షణకు పాటుపడుతున్నారు. దాదాపుగా వందల సంవత్సరాల క్రితం పులివెందుల పట్టణం ఏర్పడక ముందు వీరు ఇక్కడ కొలువు తీరడం విశేషం. ప్రధానంగా పులివెందులలోని పోలేపల్లి లో వెలసిన పోలేరమ్మ (ప్రస్తుతం గుంత బజార్ మసీదు వద్ద ఉన్న ఆలయం) అలాగే నడివీధి పెద్దమ్మ (బంగారం అంగళ్ళ మధ్యలో ఉన్నటువంటి ఆలయం) ఇక ప్రధానంగా శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయం (అంకాలమ్మపేటలో వెలసిన ఆలయం) ఈ మూడు ఆలయాలు వరుస క్రమంలో కొలువు తీరడం విశేషం. ఒక గ్రామంలో ఒకరో ఇద్దరో గ్రామదేవతలు కొలువుంటారు .కానీ పులివెందులలో ముగ్గురు గ్రామదేవతలు కొలువు తీరడం గొప్ప విశేషమని పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. వాస్తవానికి పులివెందుల గ్రామం ఏర్పడక ముందు నుంచే ఉన్నటువంటి ఈ ఆలయాలు ఎంతో మహిమాన్వితమైనదిగా ప్రజలు కొలుస్తుంటారు. ఈ ముగ్గురు అమ్మవారులు రాత్రి వేళల్లో గ్రామంలో సంచరిస్తూ ఎలాంటి దుష్ట శక్తులు గ్రామంలోకి ప్రవేశించకుండా అడ్డుకుంటూ ఉంటారని పురాణ కథనం ప్రచారంలో ఉంది. ముఖ్యంగా పులివెందుల పూర్వం నుంచి ఉన్న ఈ గ్రామదేవతలను చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల వారు ఎంతో భయభక్తులతో కొలిచేవారు. ప్రతి మంగళ, శుక్ర ,ఆది వారాలలో అమ్మవారల శాంతి కోసం పూజలు, జంతుబలులు ఇస్తూ తమను చల్లగా చూడమని ప్రార్థించేవారు. గ్రామం ఏర్పడిన తర్వాత పులివెందులలో ఉన్నటువంటి ప్రధాన ఆలయాలతో పాటు ముఖ్యంగా శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం, పడమటి వీరాంజనేయ స్వామి, తూర్పు వీరాంజనేయ స్వామి, వీరభద్ర స్వామి, మిట్ట మ ల్లీశ్వర స్వామి ఆలయాలతో పాటు ఈ గ్రామ దేవతలకు కూడా విశేషంగా ఉత్సవాలు నేటికీ ఆనవా యితీగా సాంప్రదాయ పద్ధంగా నిర్వహి స్తున్నారు.

ప్రతి ఏడాది దేవర ఉత్సవాన్ని నిర్వహి ంచడం ఆనవాయితీగా కొన సాగుతూ వస్తోంది. అంతేకాక ఈ సందర్భంగా పులి వెందుల గ్రామమే కాకు ండా సమీపంలో ఉన్న గ్రా మాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవార్లకు మొక్కు బడులు చెల్లించు కుంటారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు ఏవైనా అమ్మ వారు, ఆటలమ్మ, తట్టు, పొంగు, జ్వరం ఇతర రకాల వ్యాధులు వస్తే వీరి చల్లని దీవెనలు వల్ల అవి నయమ వుతాయని నమ్మకం బలంగా ఉంది. ఈ ముగ్గురు అమ్మవార్లకు ప్రతినిత్యం కులమత బేధాలు లేకుండా ముస్లిం, క్రిస్టియన్ ,హిందువులు కలసి ఐక్యంగా పూజలు నిర్వహిం చుకుంటున్నారు. గ్రామంలో నిర్వహించే దేవర కార్యక్రమంలో కూడా కుల మత భేదాలు పాటించకుండా అందరూ పాల్గొంటారు. ఈ అమ్మవార్ల చరిత్రను తెలుసుకున్న తెలుసుకున్న ఎంతోమంది ఈ ఆలయాలు ఇక్కడ ఏర్పడడం ఎంతో మహిమ ఉందంటూ పేర్కొంటున్నారు. ఈ అమ్మవార లకు నేటికీ ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాలలో క్రమం తప్పకుండా ప్రజలు చల్లను సమర్పి ంచడం, బలులు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ముగ్గు రమ్మలకు సంబంధించి అంకాలమ్మ తల్లికి అతిపెద్ద ఆలయం నిర్మిం చడం జరిగింది. మిగిలిన నడి వీధి పెద్దమ్మ, పోలేపల్లి పోలేరమ్మలకు చిన్నపాటి గుడులను నిర్మించడం విశేషం. ఇంతటి మహిమాన్వితమైన ఈ గ్రామ దేవతలు పులివెందులకు రక్షణ దేవతలుగా నేటికీని పూజలు అందుకుంటున్నారు.

## కొండపేట చెరువుకు కేసి కెనాల్ నీరు



**ఖాజీపేట మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండల పరిధిలో కొండపేటకెనాల్ కు చివరి ఆయకట్టైన కొండపేట చెరువుకు మంగళ వారం నుంచి నీటిని నింపు తున్నట్లు కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు రెడ్యం రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భ ంగా రవీంద్రారెడ్డి మాట్లా డుతూ కేసి కెనాల్ ఆయకట్టు పరిధిలోని కొండ పేట చెరువు , దుంపలగట్టు చెరువు, రావుల పల్లి చెరువు, చెముళ్లపల్లి చెరువు లను కేసి కెనాల్ నీటితో నింపను న్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు కాల్వ పరిధిలో ఉన్న చిన్న చిన్న మర మ్మత్తులు అన్ని పూర్తి చేస్తున్నా మన్నారు. కాలవకు అడ్డుగా ఉన్న కంపచెట్లను తొలగించడం, పూడిక పనులు తొలగిం చడం జరిగిందన్నారు. ప్రస్తుతం వస్తున్న నీటితో ముందుగా కొండపేట చెరువు, దుంపలగట్టు చెరువులు నింపుతు న్నామన్నారు అనంతరం చెములపల్లె చెరువు, రావులపల్లె చెరువుకు నీరు నింపనున్నట్లు తెలిపారు. ప్రధాన కాలువ నుంచి చెరువుకు వచ్చే చిన్న కాలువలు సైతం పూర్తిస్థా యిలో త్వరలో మరమ్మత్తులు చేస్తామని తెలిపారు. అందుకు సంబంధించి పనుల మంజూరుకు ఉన్న తాధి కారులకు పంపినట్లు తెలిపారు. అధికారిక ఉత్తర్వులు వచ్చిన వెంటనే మిగి లిన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. చిట్టచివరి ఆయకట్టు వరకు పూర్తి స్థాయిలో నీరు అందేలా పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## బద్వేల్ మున్సిపాలిటీ లోని 32వ వార్డు లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం..!



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డ్ సురేంద్ర నగర్163 బూతు నందు బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు సుబ్బరామయ్య యశివయ్య స్వామి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమర్ల పూటిప్రసాద్ అగ్రహారం రామసుబ్బయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని ఇంటింటా తొలిగడప కార్యక్రమం నిర్వహిస్తూ సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా లేదా అని వివరంగా అడిగి అనంతరం ఏవైనా సంక్షేమ పథకాలు రాని ఎడల మా దృష్టికి తెచ్చిన వెంటనే సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన కడప డి.ఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప నగరంలో ఆటో డ్రైవర్లు అడ్డదిడ్డంగా వాహనాలు నడపకుండా ట్రాఫిక్ రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు, కడప డిఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనల పై అవగాహన, కౌన్సిలింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఆటో డ్రైవర్ లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, వాహనానికి సంబంధించిన అన్ని రికార్డులు కలిగి ఉండాలని సూచించారు, మద్యం తాగి ఆటో నడుపుతే వాహన తనిఖీల్లో పట్టుబడి నప్పుడు, జైలుకెళ్తారని హెచ్చరించారు, చట్టపకారము వాహనంలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని పేర్కొన్నారు, చిన్నపిల్లలను స్కూళ్ళకు తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తగా వాహనం నడిపి గమ్యస్థానం చేర్చాలని వారికి తెలిపారు,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన



వారికి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సి.ఐ జావీద్, ట్రాఫిక్ ఎస్.ఐ జయరాముడు, వన్ టౌన్ ఎస్.ఐ ప్రతాప్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# బద్వేల్ లో సమయపాలన పాటించకుండాయదేచ్ఛగా మద్యం విక్రయాలు

**విచ్చలవిడిగా ఉన్న బెల్టు షాపులను నివారించాలి. - సమయపాలన పాటించని బార్ అండ్ రెస్టారెంట్ లపై చర్యలు తీసుకోవాలి. - డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎక్సేంజ్ సిఐ గారికి వినతి.**

**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ లో సమయపాలన పాటించ కుండాయ దేచ్ఛగా మద్యం విక్రయాలు అదేవిధంగావిచ్చలవిడిగా ఉన్నబెల్టు షాపుల నునివా రించి సమయ పాలన పాటించని బార్ అండ్ రెస్టారెంట్ లపై చర్యలు తీసుకోవాలి అని మంగళవారంభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రోహిబిషన్ మరియు ఎక్స్చేంజ్ శాఖ బద్వేలు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినతి పత్రం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోసమయపాలన పాటించని బార్లు,మద్యం షాపుల పై చర్యలు తీసుకోవాలని మరియు యదేచ్ఛగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయిస్తున్న వారిపై తనిఖీలు నిర్వహించి బెల్ట్ షాపులను నివారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ తమరి పరిధిలో లైసెన్స్ కలిగి ఉండి నిర్వహిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్లు ప్రభుత్వం నిర్దేశించిన సమయ పాలన పాటించకుండా తెల్లవారు జామున 5:00 గంటలకే షాపులు తెరచి మద్యం విక్రయాలు సాగిస్తూ అక్ర మార్జనకు పాల్పడుతున్నారని, మద్యం షాపుల యజమానుల ప్రోత్సాహంతో ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగుతున్నడంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మధ్యతరగతి కుటు



ంబాలు అప్పుల ఊబిలో కూరుకు పోయి,ఆర్థికంగా చితికి పోతూ,నిత్యం కుటుం బాల్లో అనిచ్చితి నెలకొని, కుటుంబ విలువలు మంట కలిసి పోతు న్నాయని, సమయపాలన పాటించని బార్ అండ్ రెస్టారెంట్లపై తనిఖీలు నిర్వ హించి, మద్యం షాపు యజమానుల ద్వారా బెల్ట్ షాపులకు తరలిస్తున్న మధ్యాన్ని నిరోధించి, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు లేకుండా ప్రతిష్టమైన చర్యలు తీసు కొనవల సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్య క్ర మంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, రూరల్ అధ్య క్షులు ముడమాల ఓబుల్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు సుధాకర్ లు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** మండలంలోని కొండూరు గ్రామం నందు మంగళవారం నాడు వ్యవసాయ శాఖ అధికారి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా కృష్ణ సుమంత్ రెడ్డి మాట్లాడుతూ ,, రైతులు అధిక ఎరువులు వాడటం వలన భూములు నిస్సారంగా తయారైతున్నవని, రైతులు పచ్చిరొట్ట ఎరువులు, అలాగే పశువుల ఎరువు తప్పకుండా వాడాలని, భాస్వరం ఎరువులు వేయద్దనీ చెప్పారు. వరి వేసిన రైతులు ఎక్కువగా యూరియా వాడుతున్నారని, 20 రోజులకు ఒకసారి ఎకరానికి 25 నుండి 30 కేజీల వరకు పాడితే సరిపోతుందని రైతులకు చెప్పారు. నానో యూరియా కూడా అందుబాటులో ఉందని రైతులు అది కూడా వాడుకో చ్చని తెలిపారు. వ్యవసాయ రైతులు గ్రూపుగా వస్తే 80% సబ్సిడీతో వ్యవసాయ శాఖ ద్వారా డ్రోన్లను ఇప్పించగలమని తెలిపారు. అలాగే కొండూరు రైతు సేవ కేంద్రం నందు పది టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేయడం జరిగింది.

# ప్రభుత్వ స్థలంలోని హెచ్చరిక బోర్డును తొలగించేందుకు ప్రయత్నించిన వారిపై ఫిర్యాదు చేసిన ఎమ్మార్వో..!

## ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.

**బద్వేల్ ( గోపవరం) మేజర్‌న్యూస్:** గోపవరం మండల పరిధిలోని గ్రామ పొలం సర్వేనెంబర్ 155 7 ప్రభుత్వ భూమిలో సిపిఎం( ఎం ఎల్ )కమ్యూనిస్టు పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండాఅక్రమంగా నిర్మాణాలు చేపట్టడంతో అక్రమ నిర్మాణాలపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించడంతో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపైస్పందించినఅప్పటి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రిఫరెన్స్ నెంబర్ ఇ6/13026/2020. తేదీ 9 6 2020 తేదీన ప్రభుత్వ భూమిలో (పిఓపి) ల్యాండ్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలోబద్వేల్ రూరల్ పోలీసులకు గోపవరం మండల రెవెన్యూ అధికారి ఫిర్యాది చేసినట్లు ఆయన ఫిర్యాదుమేరకు వారిపై కేసు నమోదు చేసి తాసిల్దారు వద్ద హాజరు పరచగా వారికి బైలుమంజూరు చేశామన్నారు. అనంతరం ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామంటూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వభూమి కి సంబంధించిన వ్యవహారం జిల్లా కలెక్టర్ పరిధిలో ఉండగా ఈనెల 20వ తేదీన సంగటి చంద్రశేఖర్ ఆయన అనుచరులు ప్రభుత్వ స్థలములో ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డునుతొలగించడమే కాకుండా రెవెన్యూ అధికారులు పెట్టిన హెచ్చరిక బోర్డుపై వారు మూత్రం పోయడం దానికి సంబంధించిన ఆధారాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోపవరం మండలం రెవిన్యూ అధికారి త్రిభువన్ రెడ్డి బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు సంగటి చంద్రశేఖర్ వారి అనుచరులపై ఫిర్యాదు చేశామని వెంటనే రూరల్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసినట్లు మండల రెవెన్యూ అధికారి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటా మన్నారు.

# గోపవరం పంచాయతీలో సు పరిపాలనలో తొలి అడుగు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శకార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి యువ నాయకులు బచాల వీర ప్రతాప్ సారథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు లో భాగంగా సోమవారం గోపవరం పంచాయతీ 215, 216 బూతులో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొని మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు దేవి రెడ్డి జయరాం రెడ్డి, మార్తల శ్రీనివాసులు రెడ్డి, రామ నాథరెడ్డి, ఈజిఎల్ శీను, సాయి రెడ్డి, శ్రీనివాసులు, రవి పురుషోత్తం, సుబ్బయ్య, వెంకట రాముడు, ప్రశాంత్ రెడ్డి తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిర్రాజుపల్లెలో పొలం పిలుస్తోంది

**ఉల్లి, కంది, జొన్న మినుము పదువు పంటలకు ఈ నెల 30 తేదీలోగా భీమా చెల్లించి కోవాలి**

**- ఆగస్టు నెల 15 తేదీ లోగా వరి పంటలకు బీమా చెల్లించాలి - జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్**

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** మండలం లోని చిర్రాజుపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ హాజరు అవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంట సాగుచేసిన ప్రతి రైతు కూడా ఈ- పంట యాప్ నందు వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే కనీస మద్దతు ధర, పెట్టుబడి రాయితీ వంటి పథకాలకు అర్హులు అవుతారని తెలిపారు. అలాగే ప్రస్తుతం రెండు రకాలు అయిన పంటల భీమా పథకాలు వాతావరణ ఆధారిత భీమా మరియు దిగుబడి ఆధారిత పంటల భీమా ల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పంటలు సాగు చేసిన రైతులు వాటికి భీమా చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే నష్టాలకు పరిహారం పొందవచ్చు అని తెలిపారు. ప్రస్తుతం ఉల్లి, మినుము,కంది,జొన్న, పసుపు పంటలకు ఈ నెల 30 వ తేది లోపల వరి పంటకి ఆగష్టు 15 లోపల పంటల భీమా చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే రైతులు అందరూ కూడా భూసార పరీక్షలను అనుసరించి ఎరువులను వేసుకోవడం వలన పెట్టుబడి ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుంది అని తెలిపారు. అలాగే జిల్లా లో ఎక్కడా ఎరువుల కొరత లేదని ప్రతి గ్రామంలో సాగు విస్తీర్ణం ఈ-పంటలో నమోదు అయిన విస్తీర్ణంను బట్టి ఎరువులను వెంటనే ఆయా రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. పరిమితికి మించి ఎరువులను వాడటం వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ఎరువాక కేంద్రం శాస్త్రవేత్త అంకయ్య మాట్లాడుతూ బత్తాయి చెట్లలో వేరుకుళ్ళు తెగులు




నివారణకు డబుల్ రింగ్ పద్దతిలో నీరు పెట్టడం వలన ఒక మొక్క నుంచి నీరు ఇంకో మొక్క కి పోకుండా చెయ్యడం వలన వేరుకుళ్ళు తెగులును నివారించవచ్చు అని తెలిపారు. ప్రస్తుతం కంది సాగు చెయ్యాలి అనుకున్న రైతులు మొక్కల మధ్య దూరం తగ్గించి నాటడం మేలు అని తెలిపారు, పచ్చి రొట్టె ఎరువులను వాడుకోవడం వలన భూమి సారవంతం అవ్వడమే కాక పంటల దిగుబడి కూడా పెరుగుతుంది అని తెలిపారు. ఉద్యానవన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం బత్తాయి మరియు ఉల్లి పంటలలో వచ్చే చీడ పీడలు మరియు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి సుజన కుమారి మాట్లాడుతూ పంట సాగుచేసిన రైతులు అందరూ కూడ ఈ- పంట యాప్ నందు వారి వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు, ప్రత్తి, మినుము పంటలలో తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు, ఈ కార్యక్రమం లో సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్చిన్నం చేసుకుం టున్నారని, ఈగల్ టీం అధికారులు తెలిపారు, కడప జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 'ఈగల్' టీం ఆధ్వర్యంలో కడప నగరంలోని ఉర్దూ మునిసిపల్ హైస్కూల్ లో మంగళవారం యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈగల్ టీం అధికారులు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, వారు అన్నారు, పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు, యువత మత్తు పదార్థాల సేవించడం ద్వారా సమాజం నుండి దూరమవుతున్నారన్నారు.పోలీసు యంత్రాంగం గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామన్నారు, మత్తు పదార్థాలు సమాచారాన్ని పోలీస్ శాఖకు తెలియచేస్తానని హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు చే ప్రతిజ్ఞ చేపించారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్ మిస్ట్రెస్ రహిమా బాను, ఈగల్ క్లబ్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ సాదిక్ అలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, 'ఈగల్' సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి. - సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐ.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న దృష్ట్యా పట్టణ ప్రజలు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలని మంగళవారం విలేకరుల సమావేశంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈ మధ్యకాలంలో ప్రమాదాలు అధికంగా జరిగి ప్రాణాలు పోగొట్టు కోవడం జరుగుతుందన్నారు. కావున వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని విన్నవించారు. హెల్మెట్ ధరించని యెడల వేయి రూపాయల వరకు జరిమానా విధించడం జరుగు తుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ద్విచక్ర వాహనాలలో ముగ్గురు లేదా నలుగురు వెళ్లరాదని, అలాగే వాహనాలను అతివేగంగా నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుట నేరమని అలా నడిపి రుజువైతే ఏడు రోజులు జైలు శిక్ష లేదా పదివేల వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు ఆటోలలో పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకోరాదన్నారు. ఏవైనా పాత చలనాలు ఉంటే మీ సేవలో మరియు ఆన్లైన్లో చెల్లించాలన్నారు.

## రైతులు లూజు విత్తనాలు కొనకండి

### వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి




**మైదుకూరు మేజర్‌న్యూస్:** లూజు విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని మైదుకూరు వ్యవసాయ అధికారి మైదుకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని యస్.మైదుకూరు మండలంలోని నంద్యాల పేట రైతు సేవాకేంద్రం పరిధిలోని వరదాయపల్లి మరియు కొత్తపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ.బాల గంగాధర్ రెడ్డి రైతు సేవా కేంద్రం సహాయకులు హాజరయ్యారు. అనంతరం అయన రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది. జింక్ సల్ఫేట్, జిప్సం 50% సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్కరైతు సేవా కేంద్రంలో పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోమని రైతులకు సూచించారు . మరియు ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవలు గురించి వివరించారు. వరి నారు నాటుటకు వారం రోజుల ముందు సెంటు విస్తీర్ణముకు 160 గ్రాములు చొప్పున కార్బోఫురాన్ గుళికలు వేసుకోవాలని.రసం పీల్చు పురుగులు, ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారణ జరుగుతుందని.అలాగే కాలిబాటలు,నారు కొసలు తుంచి నాటడం, గట్ల వెడల్పు పెంపు, జింక్,పొటాష్ వాడకం, నత్రజని సమతుల వాడకం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగింది. అలాగే.80% సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది. పకృతి వ్యవసాయ సిబ్బంది ద్రవ జీవామృతం తయారు చేసుకునే విధానాన్ని డెమో ద్వారా చూపించడం జరిగింది అలాగే వివిధ పంటలకు సంబంధించి కంది(ఎల్ ఆర్ జి-52) రకం 150,రాగి 20 ( ఇంద్రావతి )20, మినుములు టి బి జి -104 రకం 500 వి బి ఎన్ -8 రకం 250మరియు జొన్న సి ఎస్ వి -41రకం 50 నాలుగు కేజీల ప్యాకెట్లు అందుబాటులో కలవని ఆసక్తి కలిగిన రైతులు మండల వ్యవసాయ అధికారి సంప్రదించగలరని తెలియపరిచారు. ఈ కార్యాక్రమంలో విఏఏ మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతన్న సేవలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### రైతులు డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోండి. - సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.




**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు డ్రోన్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు పురుగు మందులు పిచికారి చేసుకున్నట్లయితే ఖర్చులు ఆదా అవుతుంది అదేవిధంగా పెట్టుబడి తగ్గుతుందని రైతులు సూచించారు అదేవిధంగా ఈ కార్యక్ర మంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఈ పంట నమోదు గురించి అదే విధంగా వాతావరణ ఆధారిత మరియు దిగుబడి ఆధారిత ఇన్సూరెన్స్ గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమంలో రైతులకు ఉచితంగా కందులు మినీ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది అదే విధంగా రానున్న కాలంలో రైతులకు ఇచ్చే వివిధ రకాల యాంత్రికరణ పనిముట్ల వివరాలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామంలోని అరటిపంటను మరియు కూరగాయల పంటలను పరిశీలించడం జరిగింది. మరియు వాటికి వచ్చే వివిధ రకాల తెగుళ్ల వాటి నివారణ సస్యరక్షణ పద్ధతుల గురించి రైతులు అవగాహన కల్పి ంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మరియు స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎవరికీ షేక్ హ్యాండ్స్ ఇవ్వొద్దు

### డాక్టర్ పి.కావ్య మాధురి.



**చాపాడు మేజర్‌న్యూస్:** చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆసుపత్రికి వచ్చిన చిన్నారుల ఆరోగ్యం పైన వారి తల్లిదండ్రులకు కొన్ని సలహాలు, సూచనలు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కావ్య మాధురి ఇచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ కావ్య మాధురి మాట్లాడుతూ ప్రస్తుతం భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిం చిందని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షా కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలుసు కోవడం అందరికీ అవసరమని ఆమె స్పష్టం చేశారు. వర్షం కారణంగా ఇంటి ఆవరణలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల వ్యాప్తి నివారణకు ఇంట్లోని తలుపులు, కిటికీలు, దోమతెరలతో కప్పి వేయాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోదకాలు, మెదడు వాపు వ్యాది లాంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలియజేశారు. ఆహారం, తాగు నీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆహారం వేడిగాను, కాచి చల్లార్చిన నీటిని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని ఆమె తెలియజేశారు. ఇంటి పరిసరాల్లో సెప్టిక్ ట్యాంకులు, ఇతర నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమలు సంతానోత్పత్తి చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపించినప్పుడు, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. బయటి వ్యక్తులతో కరచాలనం ( షేక్ హ్యాండ్) వీలు అయినంత తగ్గించాలని, శానిటైజర్ తో చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ కావ్య మాధురి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓబులేసు, ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య సూపర్ వైజర్స్ ప్రసాద్ భవాని, యం ఎల్ హెచ్ పి కీర్తి, ఏ ఎన్ యం శోభారాణి, ఆశా కార్యకర్త సావిత్రి పాల్గొన్నారు..

## బిశ్వనాథ్ సన్యాల్ మరణం బీమా ఉద్యమానికి తీరని లోటు

**ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జాతీయ నేతకు శ్రద్ధాంజలి ఘటించిన యూనియన్ నాయకులు**

**- ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి**



**కడప సిటీ మేజర్‌న్యూస్:** అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బిశ్వనాథ్ సన్యాల్ జూలై 21న మరణించడం దేశవ్యాప్తంగా బీమా కార్మికోద్యమానికి తీరని లోటు అని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి అన్నారు. స్థానిక డివిజనల్ కార్యాలయం ఆవరణలో డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైన సన్యాల్ ఎల్ఐసి సిబ్బంది కోసం, అసంఘటిత కార్మికుల కోసం, కోల్ వర్కర్స్ కోసం చత్తీస్ ఘర్ రాష్ట్రంలో గట్టి పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఎల్ఐసి సిబ్బంది వేతన సవరణ, పెన్షన్ సమస్యల పరిష్కారంలో ఆయన పాత్ర కీలకమైనదని అన్నారు. సంస్థ కోసం, సంఘం కోసం, సమాజం కోసం త్రికరణశుద్ధిగా పనిచేయడమే సన్యాల్ కు అర్పించే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ శ్రద్ధాంజలి కార్యక్రమంలో యూనియన్ నాయకులు అక్బర్ బాషా, వసుప్రద, అమీనా పర్వీన్, రత్న కిషోర్, సాదక్ వలి, చిన్నయ్య, శ్రీనివాసులు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు సన్యాల్ గులాబీ పుష్పాలతో నివాళి అర్పించారు.

# ఈ నెల 27న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవన్ రాక

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా పీవీఎన్ మాధవ్ ఎన్నికైన తర్వాత తొలిసారిగా ఈనెల 27న కడప పర్యటనకు రానున్నారని, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆయన పర్యటన విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డిలు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాయలసీమ ప్రాంతం నుంచి పర్యటన చేయనున్నారని తెలిపారు. 27న కడప, 28 నంద్యాల, 29న కర్నూలు, 30 అనంతపురం, 31న సత్యసాయి జిల్లాలో ఆయన పర్యటించను న్నారని తెలిపారు. రాజకీయ చైతన్యానికి మారుపేరైన రాయలసీమ ప్రాంతం నుంచి తొలిసారి పర్యటనకు వస్తున్న మాధవ పర్యటనను పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ పర్యటనలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రతి కార్యకర్తతో నేరుగా మాట్లాడి పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారన్నారు. ఈ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం అవుతుందని, కొత్త మార్పు జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్రంలో కూటమి డబల్ ఇంజన్ సర్కారు అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో మేధావి వర్గం బిజెపి వైపు చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, నాయకులు బాలకృష్ణ యాదవ్, బీరం సుబ్బారెడ్డి, సింగా రెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, ఎల్లారెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన ఎరువులు సిద్ధం

**ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. - రైతులకు ఎరువులు సకాలంలో అందేలా చూడండి - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** రైతులకు ఎరువులు సకాలంలో రైతు సేవ కేంద్రాల ద్వారా అందేలా పక్కా ప్రణాళిక తో క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ రైతుల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మరియు మార్కెటింగ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎరువుల నిల్వలు,విక్రయాలు, మార్కెటింగ్, పంటలు తదితర అంశాలపై వ్యవసాయ, మార్కెటింగ్ మార్క్ఫెడ్, డిఎస్ఓ శాఖా అధికారులు, ప్రవేట్ ఎరువుల కంపెనీల ప్రతినిధులుతో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. రైతులకు ఎరువులు అవసరమైన మేర స్టోరేజీ అందుబాటులో ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిమాండ్ ఆధారంగా ఎరువులు ఆర్ ఎస్ కే ల ద్వారా అందజేస్తామని తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు ఆర్ ఎస్ కే లలో 2900 టన్నుల ఎరువులు అందుబాటు లో ఉన్నాయని రైతులు వినియోగించు కోవాలన్నారు.ప్రవేట్ ఎరువుల డీలర్స్ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ ఈ–పాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. బల్క్‌స్టాక్ పెట్టుకుని కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు.అలాగే డీలర్స్ రైతుల డిమాండ్ ను ఆసరాగా చేసుకుని అనవసరమైన వేరే ఉత్పత్తులను, పోషకాలను లింక్ చేసి అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకొని,వారి లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే అక్రమ ఎరువుల నిలువలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా లో ఎంత ఎరువులు అలాట్మెంట్ ఉంది ,రైతులకు ఏ మేరకు విక్రయించారు, ప్రస్తు తం ఎంత అందుబాటులో ఉం దనే వివ రాలను వ్యవసాయ అధి కారులను అడిగి తెలుసు కున్నారు. జిల్లా లో మార్కెట్ యార్డు లలో ఉద యం ఏడు గంట లకే వివిధ జిల్లాల, రాష్ట్రాల పంటల మార్కెట్ ధరల పట్టికను రైతులకు డిస్ప్లే బోర్డుల ద్వారా తెలి యజే యాలన్నారు. మార్కెట్‌యా ర్డులలో దళారీలు రైతు లను మోసం చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. మార్కె టింగ్ శాఖలో పారదర్శకత ముఖ్యమని ఎవరైనా నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు చేపడతా మన్నారు.మండల వారీగా ఆర్ఎస్కే లలో స్టాక్ వివ రాలను ప్రతిరోజు మీడియా ద్వారా రైతు లకు తెలియజేయాలన్నారు.అలాగే రైతులకు పంటల వారీగా వాట్సాప్ బిజినెస్ గ్రూపును ఏర్పాటు చేసుకొని నిత్యం అందులో రైతులకు అవసరమైన వివరాలు, ప్రయోజనాలను పోస్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయ శాఖ జేడి చంద్రా నాయక్,మార్కెటింగ్ ఏ డి అజాద్ వల్లి,మార్క్ ఫెడ్ డి.ఎమ్ పరిమళజ్యోతి, హార్టికల్చర్ అధికారి రవిచంద్రబాబు,డిసిఓ వెంకట సుబ్బయ్య, కోరమాండల్, స్పిక్, ఐ పీల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు డి ఇద్దరికీ గాయాలు



**వల్లూరు మేజర్‌న్యూస్:** కడప తాడిపత్రి జాతీయ రహదారి వల్లూరు మండల పరిధిలోని కపిల్ చిట్ సమీపాన కుమార్నపల్లి నుంచి కడపకు వెళ్తున్న నందకిషోర్ ద్విచక్ర వాహనం కడప వైపు నుంచి కమలాపురంకు వెళ్తున్న బత్తాల బాబు ద్విచక్ర వాహనంలు రెండు ఢీ కొట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది, ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకున్న వల్లూరు పోలీసులు వారికి ఇద్దరికీ చికిత్స నిమిత్తము 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ కు తరలించారు..

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**

**ఉప్పరపల్లిలో ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు**



**చెన్నూరు మేజర్‌న్యూస్:** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కమలాపురం శాసనసభ సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు.మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని సంక్షేమం,అభివృద్ధి చంద్రబాబుకు రెండు కళ్లు లాంటివన్నారు.తల్లికి వందనం ద్వారా ప్రతి కుటుంబంలో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.ఏడాది కూటమి పాలనలో ప్రజలకు సుపరిపాలన అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో మున్సిపల్ కమిషనర్ భేటీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో మున్సి పల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి మంగళ వారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో జరుగు తున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆరా తీశారు. వర్షా కాలం మొదలవుతున్నందున పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని కాలువలలో పూడిక తీత పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించించారు.

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

**స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో – సీఐ షేక్ రోషన్**



**కమలాపురం మేజర్‌న్యూస్:** మూడు నెలల కొకసారి రక్త దానం చేయాల ని, రక్తదానం చేస్తే ప్రాణదా నంతో సమానం అని సిఐ షేక్ రోషన్ తెలి పారు. కడప జిల్లా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన రెండవ రక్తదాన వార్సోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయ ఆవరణంలో ఉన్నటువంటి సచివాలయం మూడులో నిర్వహించిన రక్తదాన శిబిరానికి సీఐ రోషన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, అగ్రికల్చర్ ఏడిఏ నరసింహారెడ్డి, మరియు యువకులు రక్తదానం చేశారు. వారికి సీఐ ప్రశంశా పత్రాలు, జ్యూస్లు అందజేసి అభినం దించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆరో గ్యంగా ఉండి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ప్రతి మూడు మాసాలకొకసారి రక్తదానం చేయా లన్నారు. రక్తదానంపై అపోహలు వీడాలని, రక్త దానం చేస్తే పాత కణాలు పోయి కొత్త కణాలు: ఉత్పత్తి అవుతాయని, తద్వారా మనుషులు చురుగ్గా ఉంటారన్నారు. రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానం అన్నారు. ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ రక్తాన్ని మనిషి మాత్రమే దానం చేయగలరన్నారు. ఒక రోజు రెండు రోజులు కాకుండా వారం రోజుల పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినంద నీయం అని స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. రివర్ ఫ్లో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పి.సవ్యసాచి, అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్. విజయబాబు మాట్లాడుతూ అమ్మ జన్మ నిస్తే, రక్తదాత పునర్జన్మనిస్తాడన్నారు. ఇలాంటి పుణ్యకార్యాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వలన అనేక ఆరోగ్య లాభాలు ఉన్నాయన్నారు. యువత రక్తదానం కోసం నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో, బోయిల శంకర్ రెడ్డి, కిషోర్ ట్రస్ట్ సభ్యులు నాగేంద్ర, రేవంత్, అను, రఫీ, హర్ష, అల్లాభకాష్, ముదిరాజ్ రాము, అంజి, సుదర్శన్ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

**బీటెక్ రవి**



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నడం జరిగింది. మంగళవారం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి స్వగృహం నందు ప్రజా దర్బార్ కార్యక్రమంను నిర్వహించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి . పలు సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించి వారి యొక్క సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయి. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుండడం హర్షించదగ్గ విషయం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గంలో ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ప్రజా, సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలు పరిశీలించి వాటిని పరిష్కారం చేసి అర్జీదారులకు తెలపాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రొద్దుటూరు అభివృద్ధికి సహకరించాలి

**సీఎంను కలిసి కోరిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంగళవారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తనయుడు తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి ఆరోగ్య పరిస్థితులపై కొండారెడ్డిని అడిగి తెలుసు కున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్యం కుదుటపడే వరకు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండాలని కొండారెడ్డికి సీఎం సూచించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులు, రోడ్ల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ, కూరగాయల మార్కెట్, కుందూ పెన్నా వరద కాలువ, అపెరల్ పార్క్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించారు. ప్రొద్దుటూరు నియోజక వర్గ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, నాయకులు ధనియాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి మండల పూజ

**పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్త పీఠం వారి శ్రీ సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో మంగళవారం ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి మండల పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కలశస్థాపన, భక్తుల చేత స్వామివారికి అభిషేకం, తదుపరి శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య, నవగ్రహ, ధన్వంరి, ఆయుష్ హెూమాలు, మహా పూర్ణాహుతి నిర్వహి ంచారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదం, అన్నప్రసాదం అందజేశారు.

## ఎస్వీ వెటర్నరీ కాలేజీలో ప్రారంభమైన 5 రోజుల శిక్షణ శిబిరం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో మంగళవారం సుస్థిర గ్రామీణ జీవనోపాధి లో పాడి పరిశ్రమ యొక్క అవశ్యకత అను అంశంపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. పశుపోషణ విభాగం నుంచి డాక్టర్ రాజ కిషోర్ ఈ కార్యక్రమాన్ని హైదరాబాదు ఐసిఏఆర్ వారి అనుబంధ సంస్థ అయిన నార్మ్ వారి సౌజన్యంతో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ విసి డాక్టర్ జె.వి.రమణ హాజరై ఇందులో పాల్గొన్న గ్రామీణ యువతకు రైతులకు పశు సంపద అందులో ఉన్న వివిధ ఉపాధి అవకాశాలు గురించి వివరించారు. తదుపరి రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్, పద్మశ్రీ డాక్టర్ వెంకటేశ్వరరావు సేంద్రియ వ్యవసాయం, సేంద్రియ పశుపెంపకం, దేశివాలి ఆవుల ప్రాముఖ్యత జీవ ఎరువులు రసయణాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. తదుపరి విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ శోభామణి పశువులు వాటి ఉత్పత్తుల ద్వారా అధిక లాభాలను ఆర్జిస్తున్న వారి గురించి వివరించి తదనుగుణంగా యువత ఈ రంగంలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. తదుపరి నార్మ్ హైదరాబాదు నందలి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ దేశంలో, రాష్ట్రంలో పశుసంపద పశు ఉత్పత్తులు దిగుమతులు వంటి అంశాల గురించి వివరించి వారి తరఫున రైతులందరికీ పశుసంపద అభివృద్ధికి తగిన సహాయం అందిస్తామని తెలియజేశారు, తదుపరి విసిఐ సభ్యులు, పశుసంవర్ధక సహాయ సంచాలకులు, డాక్టర్ గీతా ప్రియా ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న పథకాలపై అవగాహనతో వాటిని సద్వినియోగం చేసుకోవాలని కడపలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హేచరీ నుండి కోళ్ల పెంపకం కొరకు తగిన ప్రోత్సాహం అందజేస్తున్నామని తెలియజేశారు, విశ్వవిద్యాలయం ఎస్సీ, ఎస్టీ కన్వీనర్ డాక్టర్ మాల కొండయ్య పశువుల పెంపకంలో వ్యాధులు రాకుండా తగిన సమయంలో టీకాలు నట్టల నివారణ మందులు వాడుకోవడం వలన సుస్థిరమైన పాల ఉత్పత్తిని పొందవచ్చని తెలియజేశారు, తదుపరి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ కళాశాల తరఫున రైతులకు అందిస్తున్న సేవలు, శిక్షణ కార్యక్రమాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. శిక్షణ కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ రాజ కిషోర్ ఇందులో పాల్గొన్న వారిలో కొందరైన యువ వ్యాపారవేత్తలుగా మారి ఈ రంగంలో లాభాలను ఆర్జించి సమాజానికి నాణ్యమైన పాలు మాంసం గుడ్లు అందించాలని తెలియజేశారు మరియు పద్మశ్రీ వెంకటేశ్వర రావుకి సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ, బద్వేలు, ప్రొద్దుటూరు, కదిరి అనంతపురం జమ్మలమడుగు, మైలవరం ప్రాంతాల నుంచి 45 మంది యువ రైతులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ త్రివేణి, డాక్టర్ చరిత, డాక్టర్ ఇందిరా, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ విజయకుమార్ ఇతర అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థి, విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం



**పెండ్లిమర్రి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నాడు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థి విద్యార్థినులకు వివిధ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న నేరాలు, ప్రవర్తనా నియంత్రణ, మంచి స్పర్శ – చెడు స్పర్శ, ఫో క్సో చట్టం, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల జాగ్రత్తలతో వాడకం, 'శక్తి యాప్' ఉపయోగాలు, అత్యవసర సమయంలో ఉపయోగించ దగిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లు (112, 181, 1098, 1930) తదితర అంశాలపై విశదంగా అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో జి. ఇదురు భాష సర్కిల్ ఇన్స్పెక్టర్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ కడప వారు, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు..

# పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి..

### ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి. యం.ఓబులేసు యాదవ్ డిమాండ్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎన్నికలకు ముందు టిడిపి అలయన్స్ ఇచ్చిన హామీ ప్రకారం పేద మధ్య తరగతి విద్యార్థులకి ఉన్నత విద్యకు శాపంగా మారిన జిఓ :77 ను వెంటనే రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి. యం.ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం జారిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత 2020 నుండి ఇప్పటి వరకు వివిధ రకాల బకాయిలు విద్యార్థులకు రావాల్సిన ఉండగా కూటమి ప్రభుత్వం దాని పై స్పందించడం లేదని దాని ద్వారా కోర్స్ పూర్తించేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కళాశాల వారు ఇవ్వకుండా విద్యార్థులను భయపెడుతూ,మాకు ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు పడలేదు అవి పడితేనే మీకు సర్టిఫికెట్లు అందజేస్తామని కళాశాల యాజమాన్యులు మాట్లాడుతున్నాయి..కళాశాలలను నిర్వహించుకోవాలన్నా, అధ్యాపకులకు జీతాలు ఇవ్వాలన్న ఫీజు రియింబర్స్ మెంట్ మీద ఆధారపడిన కళాశాలలు అనేకం ఉన్నాయని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాలకు విద్యార్థులకు రావాల్సిన 6400 కోట్లు ఫీజి రియింబర్స్ మెంట్ విడుదల చేయాలన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ,ఫీజికల్ ఎడ్యుకేషన్ లాంటి డిగ్రీ కోర్స్ ల విద్యార్థులు ఇప్పటికి చేరాల్సిన వారు ప్రభుత్వం ఫీజులు విడుదల చేస్తుందో లేదో అనే భయంతో ఆలోచి స్తున్నారన్నారు.పీజీ కోర్స్ లైన ఎంబిఏ, ఎంసిఏ, ఏంఎస్సి, ఏం ఏ, ఏంఫా ర్మసీ లాంటి ఉన్నత చదువునాలను పేద మధ్య తరగతి విద్యార్థులకు దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతం ఇప్పటి విద్యా శాఖ మంత్రిలోకేష్ గారి పాదయాత్రలో అన్ని విద్యార్థుల బకాయిలు, జి ఓ నెంబర్ 77 సమస్యలను అధికారం లోకి వచ్చిన వెంటనే పరిస్లా రిస్తామని హామీ ఇచ్చారు. కానీ సంవత్సరం అయినా పరిష్క రించ లేదని, ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలకు సిద్ధం అవుతామని తెలిపారు.

## జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### –ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ 11వ ఉమ్మడి కడప జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని రాజంపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామన్ రాజు చేతులమీదుగా గోడపత్రాల ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ 11 వ ఉమ్మడి జిల్లా మహాసభలు రైల్వే కోడూరు వేదికగా ఈనెల 25వ తేదీ ఏపీ ఎన్జీవో లో జరుగుతా ఉందని ఈ కార్యక్రమాన్ని విద్యార్థినీ విద్యార్థులు మరియు మేధావులు. ప్రజల విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ మహాసభల్లో పెండింగ్లో ఉన్న ఫీజుమెంట్. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో మెస్ కాస్మోటిక్ చార్జీలు. పూర్తిస్థాయిలో తల్లికి వందనం విడుదల చేయాలని చేయాలని ఈ మహాసభ వేదిక అనేక అంశాల పైన చర్చిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు కొండయ్య. కిరణ్. శివ. కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి పంటలో - కాలి బాటలు తప్పనిసరి

### వ్యవసాయ అధికారి రమేష్




**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని మంగళవారం పార్నపల్లి గ్రామంలో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహి ంచారు .ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించి లాభాసాటి వ్యవసాయ చేయాలనీ దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు, శత్రావెత్తల సూచనలు సలహాలు పాటించాలని అలాగే రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించాలని రైతులకు ఆయన వివరించారు. అలాగే పార్నపల్లి గ్రామంలో వరి పంట దాదాపు గా 300 ఎకరాలలో పండించడం జరుగుతుందని ఇప్పుడు రైతులందరూ కూడా వరి నాట్లు వేస్తునందున వరి నాటే పొలంలో వ్యవసాయ అధికారి రమేష్ పాల్గొని వరి నాట్లు వేసేటప్పుడు నారు కొనలు త్రుంచి వేయడం వలన ఆకుముడత రాకుండా నివారించవచునని అలాగే వరి పంటలో ముఖ్యంగా జింక్ లోపం వస్తుంది కాబట్టి ఎకరకి 20 కేజీల జింక్ సల్ఫేట్ ఆఖరి దమ్ములో వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అంతేకాకుండా వరి లో సుడి దోమ సోకకుండా ప్రతి 2మీటర్ల నాట్లకి 20 సెంటిమిటరు కాలిబాటలు తీయాలి. అని రైతులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది పవన్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలను కట్టడి చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడాలి

**పూర్వపు ఆర్ఐఓ - వెంకటసుబ్బయ్య అవినీతి అక్రమాల పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి - ఆర్ఐఓ వెంకటేశ్వర్లకు - పిడిఎస్ యు ఆధ్వర్యంలో వినతి**




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో కార్పొరేట్ ప్రవేట్ జూనియర్ కళాశాలలో కట్టడి చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడాలని, అలాగే పూర్వపు ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య అవినీతి అక్రమాల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పిడిఎస్ యు ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా ఆర్ఐవో వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ..జిల్లాలో కడప నగరం, మైదుకూరు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, బద్వేల్, పోరుమామిళ్ల, పులివెందుల ప్రాంతాల్లోని కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఎంసెట్, ఐఐటి,జేఈఈ,మెయిన్స్,నీట్ పేర్లతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థులకు కనీస సౌకర్యాలు అయిన బైపీసీ ప్రాక్టికల్స్ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం, మరుగుదొడ్లు, క్రీడమైదానం కల్పించలేదన్నారు. సొంతంగా ప్రైవేట్ వసతి గృహాలు ఏర్పాటు చేసుకొని లక్షలాది రూపాయలు విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రుల నుండి దోపిడి గురి చేస్తున్నారన్నారు. అలాగే పూర్వపు ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి అత్యంత అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని నూతనంగా కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలల అనుమతులు విషయంలో లక్షలాది రూపాయలు యాజమాన్యాల దగ్గర మామూలు తీసుకొని కనీస వసతులు కల్పించకుండా అనుమతులు ఇష్టానుసారంగా ఇచ్చారన్నారు, అదేవిధంగా కడప నగరం తప్ప ఇతర ప్రాంతాల్లోని ఒకేషనల్ జూనియర్ కళాశాలలో యాజమాన్యాలు నడపడం లేదన్నారు. వారి దగ్గర నుండి ప్రతినెల మామూళ్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. విద్యార్థి యువజన ప్రజాసంఘాలగా అనేక ఫిర్యాదులు కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలల వివిధ అంశాలు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ ఏ ఒక్కటి కూడా విచారణ జరపలేదన్నారు.కావున దయవుంచి పూర్వపు ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య అవినీతి అక్రమాలు గుర్తించి విచారణ జరిపి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అలాగే కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలలను కట్టడి చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు నగర నాయకులు వసుంధర, కార్తీక్ ,అఖిల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దుచేయాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు మాసాల లోనే గత ఏ ప్రభుత్వంలో పెంచని విధంగా ఆరు మాసాలలోనే విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై 15,480 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని మోపిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ విమర్శించారు. ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా విస్మరించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకు పరిపాటి అయింద న్నారు. వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో ఈరోజు ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్స్ వ్యతిరేకించిన చంద్రబాబు, లోకేష్ లు అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్స్ ఏర్పాటుకు పచ్చ జెండా ఊపడం తగదన్నారు. స్మార్ట్ మీటర్స్ ఏర్పాటు చేస్తే పగలగొట్టండి అని పిలుపునిచ్చిన లోకేష్ ఏం సమా ధానం చెబుతారని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్స్ ఏర్పాటు చేయమని రైతులు అడిగారా. వ్యాపారస్తులు అడిగారా, పారిశ్రామికవేత్తలు అడిగారా అని ప్రశ్నించారు. ఆదానితో సెకీ ద్వారా చేసుకున్న ఒప్పందం వల్ల 25 ఏళ్లలో ప్రజలపై రూ 1.10 లక్షల అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. పెంచిన కరెంట్ చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్స్ ఏర్పాటును ఉపసం హరించు



ఆగస్టు5న విద్యుత్ కార్యాలయాల ఎదుట ఆందోళన

**రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేయాలి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**

కోవాలని ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాల యాల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. విద్యుత్ ఛార్జీల పెంపును ఉ పసంహరించుకునేంత వరకు ఆందోళన చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలన్నారు. రాయలసీమలో ప్రారం భించిన ప్రాజెక్టులకు సంపూర్ణంగా నిధులు కేటాయించి తక్షణం పూర్తి చేయా లని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జి. చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ . నాగ సుబ్బారెడ్డి, సుబ్రమణ్యం, సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ ఏఐఎస్ఎఫ్ నాయకుడు వలరాజు పాల్గొన్నారు.

## కూటమిపాలన తోనే సంక్షేమ అడుగు

**టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్**



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలనతోనే రాష్ట్రంలో ప్రజా సంక్షేమ అడుగు మొదలైందని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని 43వ డివిజన్లో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు డివిజన్ ఇంచార్జ్ పటాన్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, నెరవేర్చిన పథకాలను ఆయన స్థానికులకు విడమరచి చెప్పారు. గత ప్రభుత్వ పాలన లో ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి నిర్వీర్యం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పాలన సాగిస్తుందని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడమే చంద్రన్న లక్ష్యం అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కి ప్రభుత్వం దృష్టి సాధించిందని, పరిశ్రమల స్థాపనకు మంత్రి నారా లోకేష్ వినలేని కృషి చేస్తున్నారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సమీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ జెండా దినోత్సవం

**హెచ్ఎం శివమునెమ్మ**




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జాతీయ జెండా దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించినట్లు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం శివము నెమ్మ అన్నారు. మంగళవారం ఆ పాఠశాల ఆవరణంలో విధ్యార్థులు జెండా వం దనం చేశారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ ప్రతి ఏడాది జులై 22న ఈ కార్యక్రమం నిర్వ హిస్తామని, 1947 జులై 22 నుంచి అధికారి కంగా జాతీయ జెండాను భారత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. జెండాలోని త్రివర్ణ రంగుల్లో కాషాయం త్యాగానికి, తెలుపు శాంతి కి, ముదురు ఆకుపచ్చ పాడి పంటలకి, అశోక చక్రం ధర్మానికి సంకేతమన్నా రు. దేశభక్తి, జాతీయ ఐక్యత, గర్వా న్ని దేశ పౌరుల్లో పెంపోదిస్తుందన్నారు. అలాగే స్వాతంత్ర్యోద్యమంలో అమ రులైన వారందరినీ స్మరణకు గుర్తు చేస్తోందన్నారు. జాతీయ జెండాను ప్రతి పౌరుడు గౌరవించి, దీని ఖ్యాతి ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు చోట్ల 36 మద్యం బాటిళ్లు స్వాధీనం

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** అక్రమంగా మద్యం బాటిల్లు అమ్ముతున్న ఇరువురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 36 బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఇడమడక గ్రామం వద్ద అక్రమంగా మద్యం బాటిల్లు విక్రయిస్తున్న ఇడమడక గ్రామానికి చెందిన ముద్దం రామమోహన్ తండ్రి వెంకట సుబ్బన్న అనే వ్యక్తి వద్ద నుంచి 20 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకుని అతనిని అరెస్ట్ చేసినట్టు ఎస్ ఐ తెలిపారు. అలాగే మనేరాంపల్లె గ్రామం వద్ద అక్రమంగా మద్యం బాటిల్లు విక్రయిస్తున్న అదే గ్రామానికి చెందిన పల్లె రామిరెడ్డి తండ్రి చిన్న నాగిరెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 16 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ ఇరువురి పై కేసు నమోదు చేసి కొట్టుకు హాజరు పడుతున్నట్లు ఆయన తెలిపారు

## కామ్రేడ్ అచ్యుతానందన్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం లోని సుందరయ్య భవనంలో సిపిఎం ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్ అచ్యుతానందన్ మరణించడం పట్ల సంతాపాన్ని తెలిపి ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ..ఎర్ర సూరీడు ఎందరో రాజకీయ నాయకులు కు స్ఫూర్తి ప్రదాత, ఆదర్శ నేత కరుడుగట్టిన కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ అచ్యుతానంద అన్నారు. కామ్రేడ్ అచ్యుతానందన్ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడిగా అనేక పోరాటాల్లో కీలకమైన వ్యక్తిగా వ్యవహరించారు 17 సంవత్సరాలకే కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా చేరారు కామ్రేడ్ కృష్ణ పిల్లే నాయకత్వంలో భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికుల పోరాటాలకు ప్రత్యక్ష నాయకత్వం వహించారు కేరళలో కమ్యూనిస్టు పార్టీని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర నిర్వహించారు 1956లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఎన్నుకోబడ్డారు 1964 సిపిఐ(యం) ఏర్పాటులో 32 మంది లో అచ్యుతానందన్ ఒకరు 1980 నుండి 1991 వరకు కేరళ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1964 లో కేంద్ర కమిటీ లోకి 1985లో పోల్యుట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నుకోబడ్డారు 2022 వరకు కేంద్ర కమిటీలో కొనసాగారు కేరళ అసెంబ్లీకి 7 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు రెండు పర్యాయాలు ప్రతిపక్ష నేతగా 2006 నుండి 2011 వరకు కేరళ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగాను సేవలందించారు ముఖ్యమంత్రిగా ఆయన పాలనలో ప్రజల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టారు 8 దశాబ్దాల కమ్యూనిస్టు ఉద్యమంలో వి.ఎస్ అచ్యుతానందన్ కేరళ రాష్ట్రానికి ఉద్యమానికి కీలకమైన నాయకుడిగా ఉన్నారు ప్రజల్లో మంచి పేరున్న నాయకుడిగా సామాజిక న్యాయం పట్ల కట్టుబడిన వాడిగా కేరళ రాజకీయాల్లో మంచి గుర్తింపు పొందినవారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సభ్యులు గండి గురయ్య, ఎర్రంపల్లి అజయ్, కార్యకర్తలు చిన్నప్ప, కలివేలి రాజశేఖర్, గురయ్య, ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

## సంఘం బలోపేతానికి కృషి చేస్తాం

**మళ్లీ బలిజ సంఘం అధ్యక్షులుగా బాధ్యతలు**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీగౌరిదేవి ఆలయ బలిజ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. బలిజ సంఘం అధ్యక్షులుగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం శ్రీగౌరీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ తమ అధ్యక్ష పదవి కాలంలో సంఘానికి సంబంధించిన పలు సమస్యల పరిష్కా రానికి కృషి చేశామన్నారు. అలాగే సభ్యులు తిరిగి తమరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

# విద్యుత్తు కార్మికుల సమస్యలపై డైరెక్టర్ కు వినతి

**కడప మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కడప కమిటీ తరపున ఏపీ ట్రాన్స్కో డైరెక్టర్ వెంకటేశ్వర రావుకు కడప జోన్ పరిధిలోని విద్యుత్ కార్మికుల ప్రధాన సమస్యలపై వినతిపత్రం అందజేశారు సమస్యలపైడైరెక్టర్ స్పందిస్తూ, తాము పరిధిలో ఉన్న సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు . సమస్యలను సమగ్రంగా పరిశీలించి, పునరాలోచించి కార్మికులకు న్యాయం చేస్తామన్నారు2023 తర్వాత చేరిన హై స్కిల్డ్ కార్మికులకు ?21,500 జీతం ఇవాలి. కానీ కడప ఎస్సీ ఓ అండ్ ఎం కార్యాలయంలో ఇప్పటికీ ?18,500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. దీనిపై తక్షణ చర్య తీసుకొని సమాన జీతం అమలు చేయాలని అలాగే సి.బి.డి గ్యాంగ్ కార్మికుడు గణేష్ ను విధులోకి తీసుకోవాలని విజ్ఞప్తచేశారు. ఈ అంశాలన్నింటిపై డైరెక్టర్ తక్షణంగా స్పందిస్తూ, కడప జోన్ పరిధిలో ఉన్న అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు అన్నారు. పెండింగ్ సమస్యలను పరిశీలించి త్వరితగతిన



పరిష్కరించాలని,విజయవాడ పరిధిలో చేయవలసిన అంశాలను కూడా త్వరగా పరిశీలించి న్యాయం చేస్తానని తెలియజేశారు. 3045 కమిటీ నాయ కులు ఇస్మాయిల్ - కడప జోన్ అధ్యక్షులు, సుబ్రాయుడు - కడప జిల్లా అధ్యక్షులు, రమణ,శివ, హరి రాయల్, పుష్పరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్న ప్రసాద్ పై ఫోక్సో కేసు నమోదు

**ఎస్ ఐ వినోద్ కుమార్**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మైనర్ బాలికను వేధింపులు గురిచేస్తున్న ప్రసాద్ అనే వ్యక్తిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఎకోపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి గత కొంతకాలంగా మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తూ అనంతరం బలవం తంగా బెదిరించి లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం చెంచయ్య గారి ప్రసాద్ అనే వ్యక్తి పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు